UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

**Shaik Sabjee** 9440016343

**P. Babu Reddy** 9490300650

ప్రచురణార్థం

**తేది: 03.03.2020**

# సిపిఎస్ రద్దు, 11వ పిఆర్‌సి అమలు కోసం కదం తొక్కిన ఉపాధ్యాయులు - యుటియఫ్

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మార్చి 3వ తేదీ (03.03.2020) యుటియఫ్ ఆధ్వర్యంలో వేలాది మంది ఉపాధ్యాయులు జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభల్లో పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోగా సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి తన హామీలు అమలు చేయాలని నినదించారు. పిఆర్‌సి అమలుకు, డిఏ బకాయిలు చెల్లించేందుకు రాబోయే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మరియు సిఐటియు నాయకులు, జేఏసీ జిల్లా నాయకులు ఉపాధ్యాయులకు మద్దతుగా ర్యాలీలు, సభల్లో పాల్గొన్నారు.

అన్ని జిల్లా కేంద్రాల్లో కలిపి సుమారు 20,000 మందిపైగా ఉపాధ్యాయులు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కారం చేయాలని వారు కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, సిటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ప్రకాశం జిల్లా ఒంగోలులో, రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, ఎమ్మెల్సీ రాము సూర్యారావు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్‌వర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో, మరో ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మరియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.కుసుమకుమారి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు గుంటూరులో, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య నెల్లూరులో, యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్ నాగమణి, వి.మహేష్ విశాఖలో, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి చిత్తూరులో, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి కర్నూలులో, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఏ.గఫూర్ మరియు రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా కడపలో, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ యం.గేయానంద్, రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్‌కుమార్, యం.సుధాకర్ అనంతపురంలో, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో, విజయనగరంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, యుటియఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ చైర్మన్ డి.రాము, శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి మరియు అన్ని జిల్లాల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా నాయకులు ఎన్జీవో నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇట్లు

భవదీయులు

**(షేక్ సాబ్జీ)**
అధ్యక్షులు

**(పి.బాబురెడ్డి)**
ప్రధానకార్యదర్శి